శ్రీరస్తు

మంత్రపుష్పమ్

- భావార్థముతో. -

శుభమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్ 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

నవగ్రహ ధ్యాన శ్లోకములు, మూల మంత్రములు

నవగ్రహ ధ్యానం: నమః సూర్యాయ చంద్రాయ మంగళాయ బుధాయచ
గురుశుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

సూర్య: అశ్వ ధ్వజాయ విద్మహే పద్మ హస్తాయ ధీమహి తన్నో సూర్య ప్రచోదయాత్॥
జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మిదివాకరం.

ధ్యానమ్: ద్విభుజం పద్మహస్తం చ వరదం మకుటాన్వితమ్।
ధ్యాయేద్దివాకరం దేవం సర్వాభీష్టప్రదాయకమ్॥

మూల మంత్రం: ఆ కృష్ణేన రజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యం చ।
హిరణ్యయేన సవితా రథేనా ఆదేవో యాతి భువనాని పశ్యన్॥

చంద్ర: పద్మధ్వజాయ విద్మహే హేమరూపాయ ధీమహి తన్నో సోమ ప్రచోదయాత్॥
దధి శంఖ తుషారాభం క్షీరోదార్ణవ సముద్భవం
నమామి శశినం సోమ శంభోర్మకుటభూషణం.

ధ్యానమ్: (జటాధరశిరోరత్నం)గదాధర ధరం దేవం శ్వేతవర్ణం నిశాకరమ్।
ధ్యాయేదమృతసంభూతం సర్వకామఫలప్రదమ్॥

మూల మంత్రం: అప్యాయస్వ సమేతు తే -
విశ్వత స్సోమవృష్టియం భవా వాజస్య సంగంథే॥

కుజ: వీర ధ్వజాయ విద్మహే విఘ్నహస్తాయ ధీమహి తన్నో భౌమ ప్రచోదయాత్॥

ధ్యానమ్: రక్తమాల్యాంబరధరం (మేషారూఢం)హేమరూపం చతుర్భుజమ్।
ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభం
కుమారం శక్తిహస్తం తం మంగళం ప్రణ మామ్యహం
శక్తిశూల గదాపద్మాన్ ధారయంతం కరాంబుజైః॥

మూలమంత్రం: అగ్నిర్మూర్థా దివః కకు త్పతిః పృథివ్యా అయం
అపాగ్ం రేతాగ్ంసి జిన్వతి.

బుధ: గజ ధ్వజాయ విద్మహే శుక హస్తాయ ధీమహి తన్నో బుధ ప్రచోదయాత్॥
ప్రియాంగు కలికాశ్యామం రూపేణా ప్రతిమం బుధం
సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహం.

ధ్యానమ్: సింహారూఢం చతుర్బాహుం ఖడ్గచర్మగదాధరం।
సోమపుత్రం మహాసౌమ్యం ధ్యాయేత్సర్వార్థసిద్ధిదమ్॥

మూలమంత్రం: ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజా గృహ్యేన మిష్టాపూర్తేసగ్ం సృజేథామయంచ
పునః కృణ్వగ్గ్స్వా పితరం యువానమన్వాతాగ్ంసీత్వయి తంతుమేతమ్।

47వ పేజీ చూడుము.

మంత్రపుష్పమ్ - భావార్థముతో

ఓం ధాతా పురస్తా ద్య ముదాజహార
శక్రః ప్ర విద్వాన్ ప్రదిశ శ్చతస్రః
త మేవం విద్వా నమృత ఇహ భవతి
నాన్యః పన్థా అయనాయ విద్యతే॥

(ఈ మంత్రపుష్పమున విరాట్పురుషుడు వర్ణింపబడెను. ప్రార్థించువారికి సకల శుభముల నతడు ప్రసాదించునని ప్రజాపతి ప్రస్తుతించెను. సకల దిశలందును గల సకల ప్రాణుల సంరక్షకునిగ ఇంద్రుడా పరమాత్మను తెలిసికొనెను. ఏ విద్వాంసుడు ఆ పరమపురుషుని తనకంటె నభిన్నునిగ బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానముచే నెఱుంగునో అతడు అమృతత్త్వమును పొందును. పరమపురుషుని తెలిసికొనుట తప్ప అమృతత్త్వ ప్రాప్తికి మార్గాంతరములేదు.)

(పరమపురుషుడు యీ మంత్రపుష్పమును నిర్మింపగా, అన్ని ప్రాణికోటిని రక్షించే ఉద్దేశ్యంతో ఇంద్రుడు దీనిని అన్ని దిక్కులకు వ్యాపింపజేసాడు. ఆ పరమాత్ముని ధ్యానం వల్ల అమృతత్వం లభిస్తుంది. మోక్షమార్గానికి దీనిని మించినదిలేదు.)

సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్।
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదమ్॥

(అనంత శిరములు, అనంత నేత్రములు కలవాడును, విశ్వమునకు సుఖమును కల్గించు వాడును, సర్వప్రాణులకు ఆధారభూతుడును, నిత్యుడును విశ్వశ్రేయమును కూర్చువాడును, మంగళకరుడును, మోక్ష ప్రదాతయునగు నారాయణునకు నా నమస్కారము)

(వేయి తలలతో, అనేకమైన కన్నులు కలిగి ప్రపంచమునకు సుఖమునిచ్చేవాడు, సర్వవ్యాపకుడు, సమస్త ప్రాణికోటికి ఆధారభూతమైనవాడు, శాశ్వతమైనవాడు, అనేక శుభములను కలుగచేసేవాడు ఐన నారాయణునకు నమస్కారము)

విశ్వతః పరమా న్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్।
విశ్వ మే వేదం పురుష స్త ద్విశ్వ ముపజీవతి।
పతిం విశ్వస్యా త్మే(్య)శ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతమ్।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానాం పరాయణమ్॥

(విశ్వరూపుడును, విశ్వాతీతుడును పరమాత్మయు, శాశ్వతుడును, మంగళకరుడునగు నారాయణుడు, విశ్వాధారుడు, శాశ్వతుడును, వేదాదులచే ప్రశంసింపబడినవాడును, మునులచే ప్రస్తుతింపబడినవాడునగు నారాయణుడు, గురు శుశ్రూషాదులచే తెలిసికొనదగిన వాడు. అట్టి సర్వాంతర్యామిరూపుడగు నారాయణునకు నమస్కారము)

(విశ్వానికి అతీతమైనవాడు, విశ్వమే తానైనవాడు, నిత్యుడు,సర్వము వ్యాపించినవాడు, విశ్వానికి జీవనాధారమైనవాడు, విశ్వపతి, విశ్వానికి ఈశ్వరుడు, శాశ్వతుడు, మంగళకరుడు, నాశరహితుడు, విశ్వాత్ముడు, విశ్వపరాయణుడు ఐన శ్రీమన్నారాయణునకు వందనము)

నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః।
నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥

(నారాయణుడే పరంజ్యోతి, అతడే పరమాత్మ. నారాయణుడే పరబ్రహ్మ. సత్య స్వరూపుడు, సర్వోత్తముడును నారాయణుడే. అట్టి నారాయణునకు నమస్కారము)

నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః।
యచ్చ కిఞ్చి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా॥

(ధ్యానమును, ధ్యానించువాడును నారాయణుడే, అనేక కోటి బ్రహ్మాండములు కలవని వినబడునవియు, మనకు కనిపించు లోకముకూడ నారాయణుడే.)

(ఈ కనిపించే, వినిపించే సమస్త జగత్తునందు – లోపలా, వెలుపలా – అంతటా ఆ పరమాత్మయే (నారాయణుడే)) వ్యాపించి యున్నాడు.)

అంత ర్బహిశ్చ త త్సర్వం వ్యాప్య నారాయణః స్థితః।
అనంత మవ్యయం కవిగ్ం సముద్రేఽన్తం విశ్వశంభువమ్॥

(బ్రహ్మాండమునందు స్వల్పమైన జగత్తు మహాకాశమున ఘటాకాశమువలె వుంది. నారాయణుడే బాహ్యాభ్యంతరములందంతట నిండియున్నాడు. అతడు నాశరహితుడు, అచ్యుతుడు. అతనే ధ్యానము సాగరరూపమగు సంసారమునందు వైరాగ్యమును కల్గించును. జీవులను సంసార సముద్రము దాటించి విముక్తిని ఇచ్చును. అతడు విశ్వమునకు సుఖమును కల్గించునాడు.)

(అంటే పరమాత్మ సర్వవ్యాపి. ఆయన లేని చోటు లేదు. అన్నింటికీ లోపలా - బయటా ఆయనే. ఆయన ఎలాంటి వాడు? - ఆయన అనంతుడు - నాశనంలేనివాడు - సర్వజ్ఞుడు - విశ్వవిరాట్ పురుషుడు) (మరి అట్టి పరమాత్మ ఎక్కడున్నాడు? ఎక్కడ వెతకాలి? నీలోనే. - నీలో ఎక్కడ?)

పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్।
అధో నిష్ట్యా వితస్త్యాంతే నాభ్యా ముపరి తిష్ఠతి॥

(నాభికిపైభాగమునను, కంఠమునకు దిగువగను (12)ద్వాదశాంగుళ పరిమాణము గల భాగమున అధోముఖముగల కమలమువంటి హృదయము కలదు.)

(కంఠానికి బెత్తెడు క్రిందుగా - నాభి(బొడ్డుకు)కి జానెడు పైన గల గుండెకు కుడివైపుగా దూరంలో హృదయ కుహరం ఉంది. అక్కడ దిగువ ముఖంగా - అంటే వాల్చేసిన ముఖంతో తామర మొగ్గలాంటి పద్మకోశం ఉంది. కోశం అంటే ఒర - పద్మంలాంటి ఒర - అందులో...)

జ్వాలమాలాకులం భాతి విశ్వ స్యాఽఽయతనం మహత్।
సంతతగ్ం శిలాభిస్తు లంబ త్యాకోశ సన్నిభమ్॥

(జ్వాలామాలికలచే ప్రకాశించుచు, నానావిధములగు నాడీ సముదాయములు వ్రేలాడుచుండు హృదయ కమలము నారాయణునకు స్థానము.)

(ఈ పద్మ కోశంలో సమస్త బ్రహ్మాండానికి ఆధారభూతమైనట్టిది, చాలా గొప్పదైనదీ, ప్రజ్వలిస్తున్న జ్వాలలతో కూడినట్టిది ఐన పరమాత్మ దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాడు. - ఈ పద్మ కోశం నుండి అనేక నాడులు - నాళాలు - దేహమంతటా అన్ని వైపులకు వ్యాపించి ఉన్నాయి)

తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితమ్।
తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః॥

(ఆ హృదయకమలమున కగ్ర భాగమునందు కొద్దిగ వికసించిన కమలము వంటి కమలము కలదు. అది జీవస్థానము. అందు సర్వము ప్రతిష్ఠింపబడినది. ఆ కమలము మధ్యభాగము నందు అంతట ప్రజ్వలించు వైశ్వానరుడను జఠరాగ్ని కలదు.)

(అందులో ఒక ప్రధానమైన నాడి ఉంది. దాని మధ్యలో ఒక సూక్ష్మమైన రంధ్రం అంటే ఖాళీ ప్రదేశం ఉన్నది. అక్కడ - అంటే ఆ ఖాళీలో అనేక ముఖాలుగల అగ్ని ఉన్నది. దీనినే వైశ్వానరాగ్ని (జఠరాగ్ని) అంటారు.)

సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః।
తిర్య గూర్ధ్వ మధ శ్శాయీ రశ్మయ స్తస్య సన్తతా॥

(ఆ వైశ్వానరుడు భుజించి ఆహారము ఆయా భాగములలో విభజింపబడి క్రిందుగను, మీదుగను అడ్డముగనున్నది. అందలి కిరణములు ఆపాదమస్తకము వ్యాపించి ప్రకాశించుచున్నవి.)

(ఈ అగ్ని జ్వాలలతో ఉంటుంది. ఆ జ్వాలలన్నీ ఎలా వ్యాపించి ఉన్నాయంటే - ఈ జ్వాలలన్నీ పైకీ, క్రిందికీ, ప్రక్కలకీ అన్ని వైపులకూ దేహమునందు అంతటా ఉన్న నాడులలలోకి వ్యాపించి దేహాన్ని ఎప్పుడూ వేడిగా ఉంచుతుంది. 98.40 వేడితో శరీరాన్ని చైతన్యవంతం చేస్తుంది.) (ఈ వేడిగనుక లభించక దేహం చల్లబడితే ఏం చేస్తారో తెలుసు కదా!)

సంతాపయతి స్వం దేహ మాపాద తల మస్తకః।
తస్య మధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః॥

(వైశ్వానరోపాసకు లట్టి దేహకాంతిని సాధింపగలరు. జఠరాగ్ని మధ్య సూక్ష్మమగు జ్వాల పైకెగురుచున్నది.)

(ఈ జ్వాలలతో కూడిన అగ్ని పాదతలం (అరికాళ్ళ) నుండి మస్తకం (తల) వరకు అంతటావ్యాపించి తగినంత వేడినిచ్చి దేహాన్ని నిలుపుతుంది. అంటే దేహాన్ని వేడిగా చైతన్యంగా ఉంచే కేంద్రం హృదయకోశంలో ఉన్నదన్నమాట) (ఈ అగ్నియే - వైశ్వానరాగ్నియే మనం తిన్న ఆహారాన్ని పచనం చేసి - ఆ సారాన్ని సప్తధాతువులకు - అంటే - చర్మం, రక్తం, మాంసం, క్రొవ్వు, ఎముకలు ఇలా అన్నింటికి సరఫరా చేస్తుంది. ఏయే భాగాలకు ఎంతెంత సారాన్ని - ఎప్పుడెప్పుడు ఏ విధంగా అందించాలో ఆ విధంగా అందించి శరీరాన్ని నిలబెడుతుంది. ఈ విషయాన్నే బృహదారణ్యకోపనిషత్తు కూడా చెబుతున్నది - (మంత్రం) అయమగ్నిర్ వైశ్వానరో యో ఉ_య మంతః పురుషే యేనేద మన్నం పచ్యతే, యదిద మద్యతే, తస్యైష ఘోషో భవతి యమే తత్ కర్ణావ పిధాయ శృణోతి। సయదోత్క్ర మిష్యన్ భవతి నైనం ఘోష శృణోతి॥ - అంటే - మనుష్యుల హృదయ కమలంలో ఉన్న ఈ వైశ్వానరాగ్ని తిన్న అన్నాన్ని పచనం చేస్తుంది. ఇది మనలో ఉన్నట్లు ఎలా తెలుస్తుంది? - మన రెండు చెవులు మూసుకుంటే మనకు "ఊ" అనే ఘోష(ధ్వని) ఎడతెగకుండా వినిపిస్తుంది. ఈ ధ్వని వైశ్వానరాగ్నిదే. మరణ సమయంలో ఈ అగ్ని దేహంలో నుండి బయటకు వెళ్ళటానికి పూనుకోవటంతో అప్పుడు ఈ ఘోష మనకు వినిపించదు - ఈ ఘోష తగ్గితే రోజులు దగ్గరపడ్డట్టే అని తెలుసుకోవచ్చు) ఇలా శరీరాన్ని నెలబెట్టే వైశ్వానర అగ్నిజ్వాలల్లో పరమాత్మ ఏ రూపంలో ఎలా ఉన్నాడు?)

(మనం తిన్న అన్నాన్ని ఆ అగ్ని సముచిత భాగాలుగా విభజిస్తుంది. ఆ అగ్ని కిరణాలు ఆపాదమస్తకం వ్యాపించి వున్నాయి. ఈ న్యాసముచే యోగధ్యానాదులు చేసేవారు మహాతేజోవంతులౌతారు)

నీలతో యదమధ్యస్థా ద్విద్యుల్లేఖే వ భాస్వరా।
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా॥

(ఆ సూక్ష్మజ్వాల నీలమేఘముల మధ్యనుండి మెఱపుతీగవలెనున్నది. నీవార ధాన్యపు ముల్లువలె సూక్ష్మమై పచ్చని కాంతితో ఆ జ్వాల అణురూపమున నున్నది.)

(హృదయకుహరంలోని ప్రధాననాడి మధ్యలోని రంధ్రంలో ఉన అగ్నిజ్వాలల్లో - ఒక అగ్నిజ్వాల (వహ్నిశిఖ) సూక్ష్మాతి సూక్ష్మ మైనది. (అణీయ), పైకి లేచి ఉన్నది (ఊర్ధ్వా) అది ఎలా ఉంది? - నీలమేఘం హద్యన మెరిసే మెరుపు తీగలాగ (విద్యుల్లేఖ) ప్రకాశిస్తూ ఉన్నది. దాని రంగు పీతవర్ణ - అంటే పసుపు రంగు. అది వడ్లగింజ మొనలాగా (నీవార శూకవత్) సూక్ష్మంగా ఉన్నది.)

(ఈ జఠరాగ్ని మధ్య సూక్ష్మమైన అగ్నిశిఖ ఊర్ధ్వదిశగా పైకెగియుచున్నది. అది నీలమేఘం మధ్య మెరుపువలె ప్రకాశించుచున్నది. నివ్వరి ధాన్యపు ముల్లువలె సూక్ష్మమై పచ్చని ఛాయ కలిగి, అది అణువుతో సమానంగావుంది).

తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః।
స బ్రహ్మ స శివ స్స హరి స్సేంద్ర స్సో౽(అ)క్షరః పరమ స్స్వరాట్॥

(ఆ జ్వాలకు మధ్యభాగమున పరమాత్మ కలడు. అతడే బ్రహ్మ. అతడే రుద్రుడు. అతడే విష్ణువు. ఇంద్రుడును అతడే. అతడు వినాశము లేనివాడు, శాశ్వతుడు, స్వయం ప్రకాశుడు, సర్వాధారుడు.)
(ఆ అగ్నిశిఖ మధ్యలో పరమాత్మ ఉంటాడు. బ్రహ్మ, శివుడు, విష్ణువు, ఇంద్రుడు అన్ని ఈ పరమాత్మయే. ఇతడే నాశరహితుడు, కూటస్థుడు. మూలకారణము, స్వయంప్రకాశము కలవాడు).
(అవతారిక: ఈ మంత్రపుష్పమున జలములు ప్రశంసింపబడినవి.
బ్రహ్మాండాద్యవాంతర సృష్టిక్రమమున జలమే సర్వాధారముగ ప్రశంసింపబడినది. చంద్రమండలము అమృతమయజలము. దేవతలును పరస్పరాశ్రయము వర్తింతురు)

యో౽(అ)పాం పుష్పం వేద।
పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి।
చంద్రమావా అపాం పుష్పమ్।
పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి।
య ఏవం వేద యో౽(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(ఎవడు జలమునకు కారణముగ దేవతను, దేవతకు కారణముగ జలము నెఱుంగునో అతడు చంపకాది పుష్పవంతుడు, పుత్రపౌత్రాది సంతతి కలవాడును,

గవాశ్వాది పశువులు కలవాడును. చంద్రుడే జలమున కాధారము. చంద్రునియందు ఉదకములు, ఉదకముల యందు చంద్రుడును కలడు.)

(ఉదకమున భగవంతుడు, ఆ భగవంతునిలో ఉదకము పరస్పరం ఆశ్రయాలై వున్నట్లు తెలుసుకొన్నవారికి పుష్పాలు, సంతానం, పశువులు లభించుచున్నవి. ఆ ఉదకస్థానం గురించి తెలుసుకొన్నవారు ముక్తులౌతారు).

అగ్ని ర్వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యోఽ(అ)గ్నే రాయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపో వా అగ్నే రాయతనమ్ ఆయతనవాన్ భవతి।
య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(అగ్ని జలముల కాధారము. సృష్టి శ్రుతియందు "అగ్నేరాపః" అని అగ్నినుండి జలమవతరించినట్లు చెప్పబడినది. అగ్ని కాధారమును తెలిసికొనినవాడే ముక్తుడు. జలములే అగ్ని కాధారములు. బ్రహ్మాండాది అవాంతర సృష్టి శ్రుతియందు 'ఆపోవా ఇదమాసన్థ్సలిలమేవ' అను వాక్యముచే జలములే సర్వాధారములని చెప్పబడుటచే ఆ జలములే అగ్నికాధారమని తెలియవలయును. ఇట్లు జలాగ్నులు పరస్పరా శ్రయములని తెలియుట ముక్తి హేతువు.)

(అగ్నిలో ఉదకం, ఉదకంలో అగ్ని పరస్పర ఆశ్రయాలు. ఈ స్థితిని గుర్తించినవారు ముక్తులౌతారు).

వాయు ర్వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యోఽ(అ)వాయో రాయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపోవై వాయో రాయతనమ్ ఆయతనవాన్ భవతి।
య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(వాయువు జలములకాధారము. వాయువున కాధారము నెఱుంగుట ముక్తి దాయకము. - మహాసృష్టి శ్రుతియందు "వాయోరగ్నిః అగ్నేరాపః" అని యుండుటచే వాయువు నుండి అగ్నియు, అగ్నినుండి నీరు పుట్టినట్లు తెలియును. కాన జలమునకు వాయువు పరోక్షకారణమని దీని భావము. అవాన్తరసృష్టి యందు జలమే వాయువునకు ఆధారముగ చెప్పబడినది. వాయుస్థానమే జలస్థానము, జలస్థానమే వాయుస్థానమని అభేదముగ నెఱుంగుట శ్రేయస్కరము.)

(వాయువు ఉదకమునకు స్థానం. వాయువునకు జలాలు స్థానం. పరస్పర ఆశ్రయాలైన వీటి స్థానాలు తెలుసుకొన్నవారు ముక్తిని పొందుతారు).

అసౌ(సో) వై తపన్నపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యోఽ(అ)ముష్యతపత ఆయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపోవా అముష్యతపత ఆయతనమ్ ఆయతనవాన్ భవతి।
య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(ఈ ప్రకాశించు సూర్యుడే జలమునకాధారమని "ఆదిత్యా జ్జాయతే వృష్టిః" అని స్మృతివాక్యమువలన తెలియుచున్నది. కాని పూర్వోక్తవిధానము ననుసరించి జలములే ఆదిత్యునకాధారములు. సూర్యస్థానమే జలస్థానము, జలస్థానమే సూర్యస్థానమని యెఱుంగవలయును.)

(తపింపజేస్తున్న ఈ సూర్యభగవానుడే జలస్థానమునకు అధిపతి. జలస్థానమే ఆదిత్యస్థానం. వీటి పరస్పర అభేదస్థితిని గుర్తించినవారు ముక్తులౌతారు).

చంద్రమా వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యశ్చంద్రమస ఆయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపో వై చంద్రమస ఆయతనమ్ ఆయతనవాన్ భవతి।

య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(హిమకిరణములు చంద్రునినుండి కలుగుటచే, చంద్రుడే జలమున కాధారము. అవాన్తరసృష్టియందు జలములే చంద్రుని కాధారము. చంద్రస్థానమే జలస్థానము. జలస్థానమే చంద్రస్థానము. ఇట్లు తెలిసినవాడు ముక్తుడు...)

(జనులందరికి సంతోషాన్ని కలుగచేసే చంద్రుడే జలస్థానానికి అధిపతి. జలాలే చంద్రుని స్థానం. ఈ విషయం తెలుసుకొన్నవారు ముక్తిని పొందుతారు).

నక్షత్రాణి వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యో నక్షత్రాణా మాయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపోవై నక్షత్రాణా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(మృగశీర్ష - ఆర్ద్ర - పునర్వసు - పుష్యమి - ఆశ్రేష - మఖ మున్నగు మహానక్షత్రయుక్త తిథులలో అధికవృష్టి కన్పించుటచే నక్షత్రములే జలమున కాధారములు. పూర్వోక్తవిధమున ఆ నక్షత్రములకు కూడ జలములే ఆధారము. జలము, నక్షత్రములు పరస్పరాశ్రయములు).

(జలాలకు నక్షత్రాలే స్థానం. ఆ నక్షత్రాల స్థితిని తెలుసుకొని నక్షత్రాలకు జలమే స్థానమని గుర్తించినవారు ముక్తులౌతారు).

పర్జన్యో వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
యః పర్జన్య స్యాయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపో వై పర్జన్య స్యాఽఽయతనమ్ ఆయతనవాన్ భవతి।

య ఏవం వేద యోఽ(అ)పా మాయతనం వేద
ఆయతనవాన్ భవతి॥

(ప్రత్యక్షముగ కనబడుటనుబట్టి మేఘమే జలమునకు ఆధారము. ఆ మేఘునకు జలములే ఆధారము. ఇట్లు మేఘస్థానమే జలస్థానమనియు, జలస్థానమే మేఘస్థానమని వానికభేదము నెఱిగినవాడు ముక్తుడు.)
(ఉదకస్థానమునకు మేఘుడే అధినేత. మేఘములకు జలమే స్థానం. ఈ విషయం గ్రహించినవాడు ముక్తి పొందుతాడు).

సంవత్సరో వా అపా మాయతనమ్ ఆయతనవాన్ భవతి।
య స్సంవత్సర స్యాయతనం వేద ఆయతనవాన్ భవతి।
ఆపో వై సంవత్సర స్యాయతనమ్ ఆయతనవాన్ భవతి।
య ఏవం వేద యోఽ(అ)ప్సు నావం ప్రతిష్ఠితాం వేద
ప్రత్యేవ తిష్ఠతి॥

(వర్షఋతువు ద్వారా సంవత్సరమే జలమునకు ఆధారము. ఆ సంవత్సరమునకు జలమే ఆధారము. సంవత్సరము జలము అన్యోన్యాశ్రయములు. ఏ పురుషుడు జలమునందు స్థిరముగనుండు నావను తెలిసికొనునో అతడు లోకమున ప్రతిష్ఠను పొందును. భూతాది లోకములు జలమునందు నావవలె సుస్థిరములై యున్నవి. ఆవరణముతో కూడిన బ్రహ్మాండము ఘనోదమను పేరుగల మహాజలమున కలదని పురాణ ప్రసిద్ధికలదు. ఇట్లు జలములే సర్వాధారములుగ, సర్వాశ్రయములుగ నిందు ప్రశంసింపబడినవి.)
(సంవత్సరమే ఉదకమునకు స్థానం ఉదకము సంవత్సరమునకు స్థానం. వీటికున్న అభేదమును గుర్తించినవాడు ముక్తుడౌతాడు. కావున ఏ విధంగా ఇవన్ని అన్యోన్య ఆశ్రయంగా వున్నవో తెలుసుకొనవలెను. ఇలా తెలుసుకొన్నవారు ముక్తులు. పడవకు, నీటికి ఎలా అన్యోన్యాశ్రయం వుందో అలాగే దీనిని కూడా గ్రహించాలి).

(ప్రక్షిప్త మంత్రములు)

(ఇమే లోకా ఆప్సు, ప్రతిష్ఠితాః త దేషాఽ (అ)భ్యక్తా।)
(యోఽప్సునావం ప్రతిష్ఠితాం వేద, ప్రత్యేవ తిష్ఠతి।)
కిం త ద్విష్ణో ర్బల మాహుః కా దీప్తిః కిం పరాయణమ్।
ఏ కో యద్ధార య ద్దేవః రేజతీ రోదసీ ఉభే।
వాతాద్విష్ణో ర్బల మాహుః అక్షరాద్దీప్తి రుచ్య తే।
త్రిపదా ద్ధారయ ద్దేవః య ద్విష్ణోరేక ముత్తమమ్॥

(ఏ విష్ణువు అయితే తానొక్కడే అయినప్పటికీ ప్రకాశించునట్టి ఈ భూమ్యంత రిక్షములను ధరించు చున్నాడో ఆ విష్ణువునకు ఆ బలము ఎందుండి లభించిది? ఆ కాంతి ఎక్కడిది? ఆయనకు సహాయకారి అయిన వస్తువు ఏది? అని పృచ్ఛచే ప్రశ్నింపబడి ఈ విధముగ చెప్పబడినది. విష్ణువునకు బలము వాయువు వలన రాబడినది. నాశరహితమైన పరబ్రహ్మము వలననే సమస్త ప్రపంచమును ప్రకాశింపజేయు సామర్థ్యముగల కాంతి కలిగినదని చెప్పబడుచున్నది. పరబ్రహ్మము యొక్క నాలుగు అంశములందలి ఒక అంశము ప్రపంచ స్వరూపముకాగా, ప్రపంచముతో సంబంధములేని, కేవలానందకర చైతన్యము లయిన మిగిలిన మూడు అంశముల వలన పొందబడిన సామర్థ్యము చేత ఆ విష్ణువు ఈ ప్రపంచమునంతను ధరించియున్నాడు. ఆ మూడు అంశముల ఏకీకృత చైతన్య స్వరూపమే విష్ణువు యొక్క ఉత్తమమైన రూపముగా తెలియవలెను.)

(ఐహికము ఆముష్మికములకు రెంటికిని స్వయంప్రకాశమూర్తి ఐన భగవంతుడు ఒక్కడే లోకాన్ని ఏవిధంగా ధరించెను? ఆ విష్ణువునకు బలమేమి? ఆయన ప్రకాశమెట్టిది. అతని (పరంధామం)ఉత్తమస్థానమేది? - ప్రాణాయామాదుల వలన విష్ణువునకు బలము కల్గెను. నాశము లేని వాడగుటవలన ప్రకాశం కలిగింది. త్రిపదా విభూతివలన ఒక్కడే లోకధారణచేయ గలిగాడు. విష్ణులోక మొక్కటియే ఆయనకి పరమపదం.)

ఓం ఆతనుష్వ ప్రతనుష్వ ఉద్ధమాఽఽధమ సంధమ।
ఆదిత్యే చన్ద్రవర్ణానామ్ గర్భమాధేహి యః పుమాన్।
ఇతస్సిక్తగ్ం సూర్య గతమ్ చంద్రమసే రసఙ్కృధి।
వారాదం జనయాగ్రేఽగ్నిమ్ య ఏకో రుద్ర ఉచ్యతే॥ (అధికపాఠం)

(ఓ ఇంద్రుడా! నీ స్వరూపమును సమస్త జనులకు అగపఱచి అనుగ్రహింపుము. యజ్ఞ ప్రదేశములందు ప్రత్యక్షము కమ్ము. నీవు వచ్చినట్లు బిగ్గరగను, అభిముఖముగను, అను కూలముగను పలుకుము. పురుష లక్షణములను కలిగిన నీవు ఈ విధముగ యజ్ఞ ప్రదేశములకు వచ్చి హవిర్భాగములను పొందిన వాడవై, పురుషుడు తన బీజమును స్త్రీయందుంచి ఏవిధముగ సంతానమును కలిగింపజేయుచున్నాడో, అ విధముగ చంద్రునివలె స్వచ్ఛతతో తెల్లగా ప్రకాశించు జలములను బీజమును సూర్యకిరణము లందుంచి వర్షింపజేయుము.

ఓ ఇంద్రుడా! ఏ అగ్ని హోత్రుడయితే ఒక్కడుగా చెప్పబడుచున్నాడో, వలముల నిచ్చు నట్టి ఆ అగ్ని హోత్రుడు మా సన్నిధి నుండునట్లు చేయుము. శుక్రగతముగను, పిమ్మట చంద్రునకు వృద్ధి కలుగునట్లుగను జేయుము. అగ్నియందు వ్రేల్చబడిన హవిస్సు సూర్యుని బొంది జలరూపమగును. ఆ జలము అంతరిక్షమున నున్న చంద్రునకు, భూమి యందలి ఓషధులకు పుష్టిని కలిగించును. కావున ఈ రెండు క్రమములను నీవు నిర్వర్తించుమని ఇంద్రుని ప్రార్థించుట ఇందలి భావముగా నెఱుంగునది.)

((అధికపాఠం...))((జాతవేదసే సునవామసోమ-
మరాతీయతీయతో విదః తివేదః।
సనః పర్షదతిదుర్గాణి విశ్వానావేవ సింధుదురితాత్యగ్నిః॥
తామగ్ని వర్ణాంతపసాజ్వలంతీం
వైరోచవీంకర్మఫలేషుజుష్టాం।

దుర్గాం దేవీగ్ంశరణమహం ప్రపద్యేసుతరసితరసేనమః॥

అగ్నే త్వంపారయానవ్యో అస్మాన్ స్వస్తిభిరతి

దుర్గాణి విశ్వా।

పూశ్చ పృథ్వీబహులాన ఉర్వీభవాతో

కాయతనయాయశంయోః॥

విశ్వానినోదుర్గహాజాత

వేదస్సింధుంనవాదురితా తిపర్షి।

అగ్నే త్రితిపన్ననసాగృణానో౾

(అ)స్మాకంబోధ్యవితాతసూనాం॥

సృతనాజితగ్ం సహమానముగ్రమగ్నిగ్ం

హువేమపరమాథుదస్థాత్।

సనఃపర్షదతిదుర్గాణి విశ్వాక్షామద్దేదో

అతిదురితా౾ (అ)త్యగ్నిః

ప్రత్నోషికమాడ్యో అధ్వరేషుసనాచ్చహోతానవృశ్చ సత్సి।

స్వాంచాగ్నేతనువంపి ప్రియస్వాస్మభ్యంచ

సౌభగమాయయస్వ॥

గోభిర్జుష్టమయుజోనిషిక్తంతవేంద్ర విష్ణోరనుసంచరేమ।

నాకస్యపృష్టమభిసంవసానో వైష్ణవీంలోక

ఇహమాదయంతాం॥))

రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే।
నమోవయం వై శ్రవణాయ కుర్మహే।
స మే కామాన్కామ కామాయ మహ్యమ్।
కామేశ్వరో వై శ్రవణో దదాతు।
కుబేరాయ వై శ్రవణాయ మహారాజాయ నమః॥

(భగవంతుడు రాజాధిరాజు. అతడే కామేశ్వరుడు, ఆ భగవంతుడు భక్తులకు సకలాభీష్టముల నొసంగుచున్నాడు. భక్తుల బహువిధ స్తోత్రములు వినుటయందాసక్తి కలవాడును, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండును అగు శ్రీమన్నారాయణునకు సాష్టాంగ ప్రణామములు.)

(రాజులందరికిని రాజగు భగవంతునకు నమస్కారము చేయుచున్నాము. కామములకు ప్రభువైన ఆ దేవుడు కోరిన కోరికల నొసగుచున్నాడు. స్తోత్ర శ్రవణము నందాసక్తి కలవాడును, బ్రహ్మాండమునకు అధిపతి, శ్రీమన్నారాయణు నకు నమస్కారము.)

ఓం తద్బ్రహ్మ ఓం తద్వాయుః ఓం తదాత్మా।
ఓం తత్సత్యం ఓం తత్సర్వమ్ ఓం తత్పురోర్నమః॥

(ఓంకారమే బ్రహ్మస్వరూపము. ఓంకారమే వాయుస్వరూపము. ఆత్మరూపము కూడా ఓంకారమే. ఆ ప్రణవమే సత్యస్వరూపము. సమస్తమునకు కారణ స్వరూపము. తచ్ఛబ్ధవాచ్యుడగు పరమాత్మయు ఓంకారమే. అట్టి ఓంకారమునకు నమస్కారము.)

("ఓం" కారమే బ్రహ్మస్వరూపము. అదే వాయువు, ఆత్మ, సత్యం, సర్వకారణ స్వరూపం. అట్టి ఓంకారమునకు నమస్కారము).

అంతశ్చరతి భూ తేషు గుహాయాం విశ్వమూర్తిషు(హః)।
త్వం యజ్ఞ స్త్వం వషట్కారస్త్వ మింద్రస్త్వగ్ం రుద్రస్త్వం॥

విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః, త్వం త దాప।
ఆపో జ్యోతి రసోఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

(విశ్వమునందలి ప్రాణులలో సర్వాంతర్యామిగనుండు ఆ పరమపురుషుడు హృదయమున నుండును. ఓ భగవంతుడా ! నీవే యజ్ఞస్వరూపుడవు. వషట్కారమవు నీవే. ఇంద్రుడవు, విష్ణుడవు, రుద్రుడవు నీవే. నీవే ప్రజాపతివి. జలము, జ్యోతియు, రసము నీ రూపములే. అమృతరూపుడును నీవే. భూర్భువస్వర్లోక స్వరూపుడవు నీవే ! నీవే ఓంకార స్వరూపుడవు.)

(ఆ ఓంకారమూర్తి సకల భూతముల హృదయాల్లోను నెలకొనివుంటాడు. ఓ దేవా! చంద్రుడు, రుద్రుడు, విష్ణువు, బ్రహ్మస్వరూపము నువ్వే. సకల ప్రజలను పాలించు వాడవు నువ్వే. ఓ దేవా! స్వయంప్రకాశం కలిగిన నువ్వే ఆపోజ్యోతివి, అమృతస్వరూపుడవు, రసరూపుడవు, భూర్భువస్సువర్లోకాల్లో ప్రణవ స్వరూపుడవు నువ్వే).

(ఓంకారమే బ్రహ్మస్వరూపము, అదియే వాయు రూపము. ఆ ప్రణవమే ఆత్మ, అదియే సత్యమును, సర్వకారణ స్వరూపమును. ఇట్లని దానిని నమస్కరించు చున్నారు. ఆ ప్రణవాత్మకమైన భగవంతుడు సమస్త భూతముల హృదయము లందుండును. పర్వతగుహాలందు సంచరించును. బాహ్యాంతర్భాగము లందంతటను మూర్తి త్రయాత్మకుడై ఉండును. ఓం దేవా! యజ్ఞము, వషట్కారమవు. ఇంద్రుడవు. రుద్రుడవు. విష్ణువవు, బ్రహ్మ స్వరూపుడవు నీవే! ప్రజలను పాలించువాడవు నీవే! ఓ దేవాః! స్వప్రకాశుడవైన నీవు ఆపోజ్యోతివి. అమృత రూపుడవు, రసరూపుడవు, బ్రహ్మరూపుడవు, భూలోక భువర్లోక సువర్లోక స్వరూపుడవు. ప్రణవ స్వరూపుడవు నువ్వే.)

ఈశానః సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం
బ్రహ్మోఽ ధిపతిః బ్రహ్మణోఽ ధిపతి ర్బ్రహ్మా,
శివో మే అస్తు సదాశివోమ్।

(పరమేశ్వరుని ఊర్ధ్వముఖమునకు ఈశానమనిపేరు. ఈశాన నామకుడగు దేవుడు సర్వవిద్యలకు అధిపతి, అఖిలప్రాణి సంరక్షకుడు, వేదసంరక్షకుడు,

హిరణ్యగర్భునకు అధిపతి అట్టి సర్వజ్ఞుడగు పరమాత్మ నన్ననుగ్రహించుటకు శాస్తుడగుగాక, ఆ సదాశివుడే నేనగుదునుగాక.)

(నీవు సర్వ విద్యలకు అధిపతివి. సమస్త భూతాధిపతివి. బ్రహ్మలోకమునకు, బ్రహ్మమునకును అధిపతివి. బ్రహ్మ స్వరూపుడవు. శివస్వరూపుడవు. ఓం కార స్వరూపుడవు. మాకు సర్వ కాలములయందును నీవు శుభములు కల్గింపవలెనని ప్రార్థించుచున్నాము.)

తద్విష్ణోః పరమంపదంగ్ం సదా పశ్యన్తి సూరయః।
దివీవ చక్షు రాతతమ్ తద్విప్రాసో విపన్య(వ్)వో
జాగృవా(దా)గ్ం సస్సమింధ తే విష్ణోర్య త్పరమం పదమ్।

(విష్ణువు యజ్ఞరూపుడు. యజ్ఞమతనివలననే ప్రతిష్ఠితమగుచున్నది. ఆ విష్ణువునుద్దేశించి చరుహోమమును 'విష్ణవే స్వాహా యజ్ఞాయ స్వాహా ప్రతిష్ఠాయై స్వాహా' అని కావింతురు.)

(తత్త్వవేత్తలు పరమపదమైన విష్ణులోకమును అంతరిక్షమునందలి నాటకదీపము వలెను విద్యావంతులు జ్ఞానదృష్టిచేత ఎల్లప్పుడు చూచుచున్నారు. పరమపదమైన, ఉత్తమమైన భగవంతుని మోక్షస్థానమును శ్రద్ధ, భక్తి కలిగినవారు పొందుదురు.)

ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణపిఙ్గలమ్।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమో నమః॥

(పరబ్రహ్మ వ్యావహారిక, పారమార్థిక సత్యరూపుడు. అట్టి పరబ్రహ్మ భక్తుల ననుగ్రహించుటకై ఉమామహేశ్వరాత్మకుడగుచున్నాడు. అతని దక్షిణ భాగము స్వర్ణచ్ఛాయతో భాసించును. పరమేశ్వరుడు యోగముచే జితేంద్రియుడు, త్రినేత్రుడు, జగత్కారణుడు. అట్టి పరమేశ్వరునకు నమస్కారము.)

(ఋత(యధార్థ)స్వరూపుడు, సత్యస్వరూపుడు, పరమాత్ముడు, బ్రహ్మస్వరూపుడు, విశ్వాకారుడు, విశ్వనేత్రుడు, ప్రపంచమునకు సుఖము కల్గించువాడు, పింగళవర్ణుడు, ఉర్ధ్వరేతస్కుడు అగు భగవంతునకు నమస్కారము.)

ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహీ
తన్నో విష్ణుః ప్రచోదయాత్।

(శ్రీమన్నారాయణుడు, సర్వవ్యాప్తియైన వాసుదేవుడు, మహావిష్ణువు మా బుద్ధిని ఆలోచనను అపరోక్షానుభవ లాభసిద్ధియందు ప్రేరేపించును గాక).

(శ్రీమన్నారాయణుడు మాకు నామస్మరణములందు అపరోక్షబుద్ధిని ప్రచోదనము చేయుగాక). (ఇది నారాయణ గాయత్రి మంత్రం. ఇక్కడ ఏ దేవుని స్తుతిస్తే ఆదేవుని గాయత్రి చెప్పుకోవచ్చు)

మహాదేవ్యైచ విద్మహే । విష్ణు పత్న్యై(పత్నీ)చ ధీమహి।
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

(మహాలక్ష్మిని భావన చేద్దాం మరియు విష్ణుపత్నియైన ఆమెను అందుకై ధ్యానిద్దాం. ఆ లక్ష్మిదేవి మనకు ప్రేరణ నిచ్చుగాక.

((అధికపాఠం...))

ఓం పురుషస్య విద్మ సహస్రాక్షస్య మహాదేవస్య ధీమహి
తన్నో రుద్రః ప్రచోదయాత్॥

(సహస్ర నేత్రములు కలవాడు మహాదేవుడునగు రుద్రుడు, అతనిని స్మరించుటకు మాకు దృఢబుద్ధిని కల్గించుగాక)

ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి
తన్నో రుద్రః ప్రచోదయాత్.

(తచ్ఛబ్దవాచ్యుడును పరమాత్మయైన మహాదేవుడగు రుద్రుడు నామస్మరణముల యందు మాకభేదబుద్ధిని కల్గించుగాక)

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నో దన్తిః ప్రచోదయాత్।

(తచ్ఛబ్దవాచ్యుడును వక్రతుండుడగు గజముఖుడు బ్రహ్మైకత్వ భావమును దృఢముగ నుంచుగాక)

ఓం తత్పురుషాయ విద్మహే చక్రతుండాయ ధీమహి
తన్నో నన్దిః ప్రచోదయాత్।

(తచ్ఛబ్దవాచ్యుడును, చక్రతుండుడగు నన్దీశ్వరుడు నామస్మరణముల యందు మాకు దృఢమగు నభేద బుద్ధి నొసంగుగాక).

ఓం తత్పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి
తన్నః షణ్ముఖః ప్రచోదయాత్।

(తచ్ఛబ్దవాచ్యుడును, మహాసైన్యాధిపతియగు షణ్ముఖుడు మా బుద్ధిని నామస్మరణముల యందు దృఢపరచునుగాక).

ఓం తత్పురుషాయవిద్మహే సువర్ణపక్షాయ ధీమహి
తన్నో గరుడః ప్రచోదయాత్।

(తచ్ఛబ్దవాచ్యుడును, సువర్ణపక్షములుగల గరుడుడు నామస్మరణముల యందు మాకు దృఢబుద్ధి నిచ్చుగాక).

ఓం వేదాత్మనా(కా)య విద్మహే। హిరణ్య గర్భాయ ధీమహీ
తన్నో బ్రహ్మ ప్రచోదయాత్

(వేదమయుడును, హిరణ్యగర్భుడునగు బ్రహ్మ నామస్మరణములందు మాకు దృఢమగు నభేదబుద్ధిని కల్గించునుగాక).

ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి
తన్నో విష్ణుః ప్రచోదయాత్।

(నారాయణుడును వాసుదేవుడు సర్వవ్యాపకుడునైన శ్రీమన్నారాయణుడు నామస్మరణములందు మాకభేదబుద్ధిని దృడపరచునుగాక.)

ఓం వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణదగ్ంష్ట్రాయ ధీమహి
తన్నో నారసిగ్ంహః ప్రచోదయాత్।

(వజ్రములవంటి నఖములు తీక్షదంష్ట్రలుగల శ్రీ నరసింహమూర్తి నామస్మరణముల యందు దృఢమైన అభేదబుద్ధిని కల్గించునుగాక.)

ఓం భాస్కరాయవిద్మహే మహద్ద్యుతికరాయ ధీమహి
తన్నో ఆదిత్యః ప్రచోదయాత్।

(దితిపుత్రుడును, భూలోకమునందు మాత్రమే వెలుగునొసంగు భాస్కరుని తెలిసికొందుము. త్రిలోకములందును వెలుగును ప్రసాదించు సూర్యుని ధ్యానించుచున్నాము. ఆదిత్యుడు ధ్యానమున మా బుద్ధిని ప్రేరేపించుగాక.)

ఓం వైశ్వానరాయవిద్మహే లాలీలాయ ధీమహీ
తన్నో అగ్నిః ప్రచోదయాత్।

(సకల పురుషులకు హితునిగ నెవనిని తలంచుచున్నామో సకలదేవతల కగ్రగణ్యుడుగ నుండుటయే ఎవనికి క్రీడగ ధ్యానింతుమో అట్టి అగ్ని మమ్ము ధ్యానమునందు ప్రేరేపించుగాక. తన యందర్పింపబడిన హవ్యములను ఆయా దేవతలకు పొందించుటను బట్టి అతని కగ్నియను పేరు కలిగినది.)

ఓం కాత్యాయనాయవిద్మహే కన్యకుమారి ధీమహి
తన్నోదుర్గిః ప్రచోదయాత్।

(దేదీప్యమానురాలవగు ఓ కుమారి! నిన్ను హరి, హరబ్రహ్మాదుల కారాధ్యదేవతగ తెలిసికొనుచున్నాము. నీవు నీ జనకునకు భుక్తి ముక్తుల ప్రసాదించుదానవు. నీవు రాక్షసులకు కష్టమచేగాని గోచరించవు. అట్టి నీవు మమ్ము ధ్యానమునకు ప్రేరేపింపుము.)

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఓం మహాదేవ్యైచ విద్మహే । విష్ణు పత్న్యైచ ధీమహి।
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

(మహాలక్ష్మిని భావన చేద్దాం మరియు విష్ణుపత్నియైన ఆమెను అందుకై ధ్యానిద్దాం. ఆ లక్ష్మిదేవి మనకు ప్రేరణ నిచ్చుగాక.)

ఓం మహేశ్వరీ విద్మహే శివదూతీ చ ధీమహి
తన్నో గౌరీ ప్రచోదయాత్।

ఓం నిరంజనాయ విద్మహే నిరాభాసాయ ధీమహి
తన్నో శ్రీనివాసః ప్రచోదయాత్।

హంస హంసాయ విద్మహే। పరమహంసాయ ధీమహి।
తన్నో హంసః ప్రచోదయాత్॥

సహస్రపరమా దేవీ శతమూలా శతాంకురా।
సర్వగ్ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్ననాశనీ॥

కాణ్డాత్కాణ్డాత్ప్రరోహన్తీ పరుషః పరుషః పరి।
ఏవా నో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ॥

యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి।
తస్యాస్తే దేవీష్టకే విధేమ హవిషా వయమ్॥

(ఇది స్నానమునకంగ భూతమగు మంత్రము. మృత్తికతోపాటు దూర్వాను (గరికను) ధరించుటకు పూర్వము పఠింపదగినది) పవిత్రమైనదర్భ పెక్కుసాధనముల కంటె శ్రేష్ఠమైనదియు, దేదీప్యమానము, పెక్కు మూలములు,

పెక్కు మొక్కలు గలిగినదియు దుస్స్వప్నమును తొలగించునదియునగు దూర్వాభిమా దేవత నా పాపము నంతటిని పారద్రోలును గాక. పాపహారిణివగు ఓ తృణవిశేసమా! నీవు సర్వకాలములందు మూలము నుండి అంకురించి మరల ఆయా గెలుపులే మూలములు కాగా అక్కడి నుండి మరల అంకురించి పెక్కు విధముల విస్తరించు చున్నావు. నీ వంశము వృద్ధిచెందు నట్లే, నీవు నాకును పుత్రపౌత్రాద్యభివృద్ధి కలుగునట్లు చేయుము. పచ్చని వన్నెతో ప్రకాశించుదానా! భక్తులచే స్తుతింపబడు ఓ తల్లీ! నీవు నీ వంశమును పెక్కువిధముల విస్తరించుకొనుచు, అనంతముఖుల వృద్ధి పొందింపజేయుచున్నావు. నీకు హవిరాదుల నొసంగి నిన్ను సేవింతుము.)

అశ్వక్రాన్తే రథక్రాన్తే విష్ణుక్రాన్తే వసుంధరా।
శిరసా ధారయిష్యామి రక్షస్వ మాం పదేపదే॥
భూమిర్ధేనుర్ధరణీ లోకధారణీ।
ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శతభాహునా॥

(గుఱ్ఱముల గిట్టలచేతను, రథములచేతను, వామనావతారమున విష్ణువుచేతను పరిశుద్ధురాలవగు ఓ భూదేవీ! నీవు రత్నగర్భవు. నేను స్నానసమయమున నిన్ను శిరసావహించు చున్నాను. స్నానమునకేగు నన్ను అడుగడుగనను రక్షింపుము. ఓ భూదేవీ ! నీవు ప్రళయకాలమున జలార్ణవమున నిమగ్నమై పెక్కు బాహువులుకల వరాహమూర్తిచే నుద్ధరింపబడితివి. భూమి కామధేనువువలె సంతోషపరచును సస్యములను, ప్రాణులను ధరించును.)

మృత్తికే హనమే పాపం యన్మయాదుష్కృతంకృతమ్।
మృత్తికే బ్రహ్మదత్తాసి కాశ్యపేనాభిమన్త్రితా।
మృత్తికే దేహిమే పుష్టిం త్వయిసర్వం ప్రతిష్ఠితమ్।

మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మేనిర్ణుదమృత్తికే।
తయా హతేనపాపేనగచ్ఛామి పరమాంగతిమ్॥

(ఓ భూదేవీ ! నీవు పరమాత్మచే భూరూపమున స్థాపింపబడితివి, కాశ్యపాదులచే స్నానసమయమున నభిమంత్రింపబడి వారి పాపముల పరిహరించితివి. తల్లీ నీ యందు చతుర్విధ ప్రాణివర్గము ప్రతిష్ఠింపబడినది. ఓ దేవీ ! నీవు నా పాపములు తొలగించి, నాకు పుష్టినొసంగుము. ప్రాణులకాధారమగు తల్లీ ! నా పాపము నంతటిని నశింపజేయుము. నీచే నా పాపము హరింపబడినచో నేను మోక్షమును పొందగలను.)

(ఈ క్రింది శ్లోకం ఆఖరున చెప్పుకోవాలి)

ఆకాశా త్పతితం తోయం యథా గచ్ఛతి సాగరం।
సర్వదేవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతిః
శ్రీ కేశవం ప్రతిగచ్ఛయతి ఓం నమయతి॥

(ఆకాశం నుండి పడిన నీరు సముద్రాన్ని ఎలా చేరుతుందో, అదే మాదిరిగా ఏ దేవునికి నమస్కారముచేసినా, ఆ నమస్కారం కేశవునికే చెందుతుంది).

ఆవాహి తేభ్యః– .... నమః
సువర్ణదివ్యమంత్రపుష్పం సమర్పయామి।

((అధికపాఠం...))......
(దేవీ)దేవతామూర్తుల మంత్రపుష్పంలో ఆయా మూర్తుల మంత్రపుష్పంతోపాటుగా శ్రీ సూక్త ఫలశ్రుతి చదువుట పరిపాటి. ముఖ్యంగా శ్రీ లక్ష్మీదేవికి.)

॥ శ్రీసూక్త ఫలశ్రుతిః ॥

((01.యః శుచిః ప్రయతో భూత్వా
జుహుయా దాజ్యమన్వహమ్।
శ్రియః పఞ్చదశర్చం చ శ్రీకామః సతతం జపేత్॥

01. ఎవరు లక్ష్మీదేవి కృపాకటాక్షార్థం ప్రార్థిస్తున్నారో వారు శుచిగా, ఇంద్రియాలు నిగ్రహించిన వారిగా ఉంటూ ప్రతిరోజు నేతితో హోమం చేయాలి. పైన తెలిపిన లక్ష్మీదేవి యొక్క పదిహేను మంత్రాలను సదా జపిస్తూ ఉండాలి.))

((మంత్రపుష్పమ్ లో సహజంగా ఇక్కడినుండే పఠించడం జరుగుతుంది)

02. ఆనన్దః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః।
ఋషయస్తే త్రయంః పుత్రాః(ప్రోక్తాః)
స్వయం శ్రీదేవి దేవతా॥

02. సుప్రసిద్ధులూ, ఋషులూ అయిన ఆనందుడు, కర్థముడు, చిక్లీతుడు ద్రష్టలు (దర్శించినవారు), మహాలక్ష్మియే దేవత.

03. పద్మాననే పద్మ ఊ(ఉ)రు పద్మాక్షీ పద్మ సంభవే।
త్వం మాం భజస్వ పద్మాక్షీ యేన సౌఖ్యం లభామ్యహమ్॥

03. పద్మమువంటి ముఖము కలదాన, పద్మము వంటి ఊరువులూ, పద్మము వంటి కన్నులూ కలదానా, పద్మము నుండి ఉద్భవించినదానా, నేను దేని వలన సంతృప్తినొందుతానో దాన్ని నువ్వు నాకు అనుగ్రహించు.

04. అశ్వదాయీ చ గోదాయి ధన దాయి మహాధనే।
ధనం మే జుషతాం దేవి(వీ) సర్వ కామార్థ సిద్ధయే॥

04. గుర్రాలను ప్రసాదించుదానా, గోవులను ప్రసాదించుదానా, సంపదలను ప్రసాదించుదానా, ధనానికి అధిదేవత అయిన మహాలక్ష్మి! అభీష్టాలన్నీ నెరవేరేటప్పుడు కలిగే సుఖాన్ని ఇచ్చే సంపదను నాకు ప్రసాదించు.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

05. పుత్ర పౌత్ర ధనం ధాన్యం హస్త శ్వా జావి గోరథమ్।
ప్రజానాం భవసి మాత ఆయుష్మన్తం కరోతు మామ్॥

05. పుత్రులు, పౌత్రులు, ధనధాన్యాలు, ఏనుగులు, గుర్రాలు ఇత్యాదులు, గోవులు, రధాలు సకలం ప్రసాదించు, జనులకు నువ్వు తల్లిగా భాసిస్తున్నావు. నన్ను ఆయుష్మంతునిగా ఒనరించాలి.

06. చంన్ద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్।
చంద్ర సూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీ ముపాస్మహే॥

06. చంద్రునిలా ఆహ్లాదంగా ప్రకాశిస్తూన్నదీ, దేవతల శక్తిగా విరాజిల్లుతూన్నదీ, సూర్యునిలా తేజస్సుతో ప్రకాశిస్తూన్నదీ, శ్రీదేవీ, ఈశ్వరీ, సూర్యచంద్రాగ్నుల యొక్క తేజస్సుకలదైన శ్రీమహాలక్ష్మిని ఆరాధిస్తున్నాను.

07. దనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యోధనం వసుః।
ధనమింద్రో బృహస్పతిర్వరు(ణో)ణం ధనమశ్ను తే॥

07. అగ్నిదేవుడూ, వాయుదేవుడూ, సూర్యభగవానుడు, అష్టవసువులూ, దేవేంద్రుడూ, దేవగురువైన బృహస్పతీ, వరుణ దేవుడూ తమ తమ సంపదలను నీ కృపతో అనుభవిస్తున్నారు.

08. వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా।
సోమం ధనస్య సోమినో మహ్యం దదాతు సోమిని॥

08. ఓ గరుత్మంతుడా! సోమరసం గ్రోలు, వృత్రాసురుని సంహరించిన ఇంద్రుడు సోమరసం గ్రోలనీ, సోమయాగం నిర్వర్తింప ఆశిస్తూన్న నాకు పుష్కలంగా ధనాన్ని ప్రసాదించనీ.

Kiron Type Institute

09. న క్రోధో న చ మాత్సర్యం న లోభో నాశుభా మతిః।
భవన్తి కృతపుణ్యానాం భక్తానాం శ్రీ సూక్తం జపేత్సదా॥

09. పుణ్యం చేసిన భక్తులకు కోపం రాదు, మాత్సర్యం ఉండదు. లోభం నశిస్తుంది. దుర్బుద్ధి పుట్టదు. భక్తిని పొందగోరువారు శ్రీసూక్తాన్ని సదా జపం చేయాలి.

10. వర్షన్తు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః।
రోహన్తు సర్వబీజాన్య వ బ్రహ్మ ద్విషో జహి॥

10. నీ కృపతో విద్యుల్లతాయుక్తాలైన మేఘాలు రేయింబవళ్ళు వర్షించనీ! విత్తనాలు యావత్తు చక్కగా మొలకెత్తి ఏపుగా పెరుగనీ! భగవంతుని నిందించేవారిని విడిచిపెట్టుము.

11. పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మ
దళాయతాక్షి! విశ్వప్రియే విష్ణుమనోఽనుకూలే
త్వత్పాదపద్మం మయిసన్నిధత్స్వ॥

11. పద్మమంటే ఇష్టపడేదానా, పద్మకుమారీ, పద్మాన్ని చేత ధరించినదానా, పద్మనివాసినీ, తామర రేకులవంటి విశాలమైన కన్నులు కలదానా, లోకానికి ప్రియమైనదానా, విష్ణువు మనస్సుకు అనుకూలురాలైనదానా, నీ పాదపద్మాలను నాపై మోపి నన్ను అనుగ్రహించు.

12. యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ।
గంభీరా వర్తనాభిః స్తనభర నమితా శుభ్ర వస్త్రోత్తరీయా॥

13. లక్ష్మీర్దివ్యై ర్గజేంద్రై ర్మణిగణ ఖచితై స్నాపితా హేమ
కుంభైః। నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే
సర్వమాఙ్గళ్యయుక్తా॥

12,13. ఎవరు పద్మం మీద ఆసీనురాలై ఉన్నదో, విస్తారమైన పిరుదులు గల వారెవరో, తామర రేకుల వంటి నేత్రాలు గలది, లోతైన నాభి గలది, స్తనాల భారంతో వంగివున్నది, స్వచ్ఛమైన వస్త్రములు, ఉత్తరీయమును ధరించినది, రత్నాలు పొదిగిన బంగారు కలశాల జలంతో దేవలోకంలోని శ్రేష్ఠతను గజరాజులచే అభిషేకింపబడుచున్నది. పద్మాన్ని చేత ధరించినది, సర్వమంగళ స్వరూపిణియైనటువంటి మహాలక్ష్మి నా గృహములో సదా నివసించనీ.

(శ్రీదేవి పద్మమున కూర్చుండియుండును. ఆ దేవి విస్తరించిన కటి (నడుము) ప్రదేశము కలది. పద్మపత్రములవలె విశాలమగు నేత్రములు కలది. నీటి సుడిగుండమువలె లోతగు నాభి కలది. ఆమె తన స్తనభారమున వంగి యుండును. ఆమె స్వచ్ఛమగు వస్త్రోత్తరీయ సంయుక్త. దివ్యగజరాజములచే వివిధ మణిగణఖచితములగు కనకకుంభములచే అభిషేకింపబడుచుండును. ఆమెకు హస్తములందుతామరపూలుండును. ఆమె సమస్త శుభములతో కూడియుండును (భక్తులగు వారి ననుగ్రహించును). అట్టి శ్రీలక్ష్మీదేవి సదా నా గృహమునందు స్థిరముగనుండుటకు, అనుగ్రహించుటకు ప్రార్థించెదను.)

14. లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీమ్।
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురామ్॥

15. శ్రీమన్మన్ద కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గఙ్గాధరామ్।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్॥

14,15. భాగ్యానికి ఆలవాలమైనదీ, క్షీరసముద్రరాజు కుమార్తె, శ్రీరంగంలో వెలసిన దేవీ, దేవలోక స్త్రీలనందరినీ దాసీజనంగా చేసుకొన్నదీ, లోకానికి ఏకైక దీపంగా భాసిస్తూన్నదీ, ఎవరి మృదల కటాక్షంతో బ్రహ్మ ఇంద్రుడు గంగాధరుడు వైభవం సంతరించుకొన్నారో, మూడు లోకాలను తన కుటుంబంగా చేసుకొన్నదీ, తామర

కొలనులో ఉద్భవించినదీ, మహావిష్ణువుకు ప్రియాతి ప్రియమైన నీకు నమస్కారం చేస్తున్నాను.

(శ్రీలక్ష్మీదేవి క్షీరసముద్రరాజు యొక్క పుత్రిక. ఆమె వైకుంఠమునకు ఈశ్వరి. సమస్త దేవకాంతలు ఆమెకు సమస్తోపచారములు చేయు దాసీజనులు. ఆమె సమస్తలోకములను ప్రకాశింపజేయుగల దీపకళిక వంటిది. ఆమె కడగంటిచూపులచే బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు సమస్త వైభవములను పొందిరి. ఆమెకు త్రిలోకములే కుటుంబము. విష్ణుమూర్తి యొక్క ప్రియురాలు. పద్మమునుండి ఉద్భవించినది. అట్టి శ్రీలక్ష్మీదేవికి నమస్కరింతును.)

16. సి(శు)ద్ధలక్ష్మీ ర్మోక్ష లక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ!
శ్రీ(ర్ల)లక్ష్మీ ర్వరలక్ష్మీ శ్చ ప్రసన్నా మమ సర్వదా॥

16. సిద్ధలక్ష్మిగాను, ముక్తిని అనుగ్రహించగల మోక్షలక్ష్మిగాను, విజయాన్ని సిద్ధింపచేసే జయలక్ష్మిగాను, విద్యను ప్రసాదించే వాగ్దేవిగాను, సంపదలిచ్చే శ్రీదేవిగాను, వరాలు ప్రసాదించగల వరలక్ష్మిగాను విరాజిల్లుతూన్న నువ్వు సదా నాకు ప్రసన్నురాలువు.

(శ్రీలక్ష్మీదేవియే శుద్ధలక్ష్మి, ఆమెయే మోక్ష (స్వర్గ-ముక్తి-భుక్తి) లక్ష్మి, జయ (సిద్ధి) లక్ష్మి, సరస్వతిదేవి, వరలక్ష్మియు ఆమెయే. అట్టి శ్రీలక్ష్మీదేవి ఎల్లప్పుడు నాకు ప్రసన్నురాలు అగుగాక !)

17. పరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహన్తీం
కమలాసనస్థామ్।
బాలార్క కోటి ప్రతిభాం త్రిణేత్రాం భజేఽహమంబాం
జగదీశ్వరీంతామ్॥

17. పర అభయ ముద్రలు చేత దాల్చినదీ, పాశ అంకుశాలను చేత ధరించినదీ, పద్మనివాసినీ, కోటి బాల సూర్యుల ప్రకాశం కలదీ, మూడు కన్నులు కలదీ, ఆదిశక్తి, జగదీశ్వరీ అయిన ఆమెను నేను స్తుతిస్తాను.

(జగదీశ్వరియగు శ్రీలక్ష్మీదేవి తన రెండు చేతులందు పాశమును, అంకుశమును ధరించి యుండును. తక్కిన రెండు చేతులలో ఒకటి వరముద్రతోను రెండవది అభయముద్రతోను ఒప్పుచుండును. ఆమె కమలమునందు కూర్చుండును. కోటి బాలసూర్యుల కాంతివంటి అనంతకాంతిగలది. ఆమెకు మూడు నేత్రములు. అట్టి అంబను నేను భజింతును.)

18. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యే త్ర్యంబకే దేవి! నారయణి నమోఽ స్తుతే॥

(శ్రీదేవి సర్వమంగళ స్వరూపము కలది. ఆమె శివా (శ్రీమాత శ్రీలక్ష్మీ, శ్రీసరస్వతీ ఉమాస్వరూపిణి). కాన ఇట శివా (పరమేశ్వరి) యనబడెను. ఆమె సర్వప్రయోజనములను సాధించగలది. ఆమె (నారాయణుని సోదరియని కలదు) త్రినేత్రములుకలది (లేక త్ర్యంబకుడగు శివుని భార్య) అట్టి జగదీశ్వరిని శరణము పొందుదును.)

19. (శ్రియై జాతః శ్రియ ఆనిర్యాయ శ్రియం వయో జనితృభ్యో దధాతు।శ్రియం వసానా అమృతత్వమాయస్(న్) (భవంతి)భజన్తి సద్య స్సమిధా మి(వి)త ధ్యూన్॥

20. శ్రియ ఏవైనం తత్ఛ్రియామాదధాతి। సన్తతమృచా వషట్కృత్యం సన్ధత్తం సంధీయతే ప్రజయా పశుభిః॥ య ఏవం వేద॥)

18,19,20. మంగళాలకల్లా మంగళకరమైన దానవు, మంగళం ప్రసాదించే దానవు, సకల శుభాలను సాదించి ఇచ్చేదానవు, శరణు పొందడానికి యుక్తమైన దానవు, మూడు కన్నులున్న దానవు అయిన దేవీ! నీకు నమస్కారము.

21. మహాదేవ్యైచ విద్మహే విష్ణుప(త్న్యై)త్నీ చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

21. మహాలక్ష్మిని భావన చేద్దాం మరియు విష్ణుపత్నియైన ఆమెను అందుకై ధ్యానిద్దాం. ఆ లక్ష్మిదేవి మనకు ప్రేరణ నిచ్చుగాక.

22. సక్తుమివతితఉనాపునంతో యత్రధీరా మనసా వాచమక్రత। అత్రాసఖా యస్సఖ్యాని జానతే భద్రైషాం లక్ష్మీర్నిహితాధివాచి॥

23. ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ ధీనామవిత్ర్యవతు॥

24. గౌరీ మిమాయ సలిలాని తక్షత్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ। అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్॥

25. శ్రీర్వర్చస్వమాయుష్యమారోగ్యమావీధాత్ పవమానం మహీయతే। ధాన్యం ధనం పశుం బహుపుత్రలాభం శతసంవత్సరం దీర్ఘమాయుః

- - - = - - -

((అధికపాఠం...))+రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే,
నమో వయం వైశ్రవణాయ కుర్మహే,
సమే కామాన్ కామకామాయ మహ్యమ్,
కామేశ్వరో వైశ్రవణో దదాతు,
కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

(దుర్గాసూక్తమ్)

(ఓం జాతవేదసే సునవామ సోమ మరాతీయతో
నిదహాతి వేదః।
స నః పర్‌షదతిదుర్గాణి విశ్వా నావేవ సిన్ధుం
దురితాఽత్యగ్నిః॥
తామగ్నివర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీ కర్మఫలేషు
జుష్టామ్।
దుర్గాం దేవీగ్ం శరణ మహం ప్రపద్యే సుతరసి
తరసే నమః॥
అగ్నేత్వం పారయా నవ్యో అస్మాన్స్వస్తిభిరతి దుర్గాణి
విశ్వా।
పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ భవా తోకాయ
తనయాయ శంయోః॥
విశ్వాని నో దుర్గహా జాతవేదః స్సిన్ధుం న్న నావా
దురితాఽతిపర్‌షి।
అగ్నే అత్రివన్మనసా గృణానోఽ (అ)స్మాకం
బోధ్యవితా తనూనామ్॥
పృతనా జితగ్ం సహమాన ముగ్ర మగ్నిగ్ం
హువేమ పరమాథ్సధస్థాత్।
స నః పర్‌షదతి దుర్గాణి విశ్వా క్షామద్దేవో
అతి దురితాఽ(అ)త్యగ్నిః।

ప్రత్నోషి క మీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా
నవ్యశ్చ సత్సి।
స్వాంచాఽగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యం చ
సౌభగ మాయజస్వ॥
గోభిర్జుష్టమయుజో నిషిక్తం తవేన్ద్ర విష్ణోరను సంచరేమ।
నాకస్య పృష్ఠమభి సంవసానో వైష్ణవీం లోక
ఇహ మాదయన్తామ్॥)
ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి।
తన్నో దుర్గిః ప్రచోదయాత్॥

- - - = - - -

శివా....

ఓం తన్ మహేశాయ విద్మహే వాగ్విషూధాయ ధీమహి।
తన్న శ్శివ ప్రచోదయాత్॥
ఓం నిధనపతయే నమః। ఓం నిధనపతాన్తికాయ నమః।
ఓం ఊర్ధ్వాయ నమః। ఓం ఊర్ధ్వ లిఙ్గాయ నమః।
ఓం హిరణ్యాయ నమః। ఓం హిరణ్యలింగాయ నమః।
ఓం సువర్ణాయ నమః। ఓం సువర్ణ లింగాయ నమః।
ఓం దివ్యాయ నమః। ఓం దివ్యలింగాయ నమః।
ఓం భవాయ నమః। ఓం భవలింగాయ నమః।
ఓం శర్వాయ నమః। ఓం శర్వలింగాయ నమః।
ఓం శివాయ నమః। ఓం శివలింగాయ నమః।

ఓం జ్వాలాయ నమః। ఓం జ్వల లింగాయ నమః।
ఓం ఆత్మాయ నమః। ఓం ఆత్మలింగాయ నమః।
ఓం పరమాయ నమః। ఓం పరమలింగాయ నమః।

(కుబేరరూపుడును, భక్తులకు సంపదల నొసంగుటకు సన్నిహితుడగు లింగమూర్తియగు పరమేశ్వరునకు నమస్కారము. స్వర్గాదిలోకములందు దేవతారూపమునను, లింగరూపమునను, దేవతలచే పూజింపబడు పరమేశ్వరునకు నమస్కారము. హిరణ్య రూపుడును, హిరణ్యలింగరూపుడగు పరమేశ్వరునకు నమస్కారము. రజితరూపుడును, రజితలింగరూపుడగు శివునకు నమస్కారము. స్వర్గసుఖరూపుడు, ఇంద్రాదులచే స్వర్గమున లింగరూపమున ప్రతిష్ఠితుడగు పరమేశ్వరునకు నమస్కారము. సంసార రూపుడును, లోకులచే పూజింపబడు శివరూపలింగాకారుడగు మహేశ్వరునకు నమస్కారము. ప్రళయ కాలమున బ్రహ్మాండమును హింసించువాడును, లేక మహాసుఖవంతుడునగు లింగమూర్తియగు మహేశునకు నమస్కారము. కల్యాణమయుడు, కల్యాణదాయకుడగు మహేశునకు నమస్కారము. జ్యోతిరూపుడును, భూలోకమున ద్వాదశ జ్యోతిర్లింగ రూపుడుగనుండు మహేశునకు నమస్కారము. సకల ప్రాణుల హృదయమందాత్మ రూపుడుగ నుండువాడును, లింగరూపుడును అగు పరమేశ్వరునకు నమస్కారము. సర్వజగద్రక్షకుడును, మోక్షసామ్రాజ్యమున రమించువాడును సర్వజ్ఞత్వ లక్షణముగలిగి సర్వోత్కృష్టుడగు పరమేశునకు నమస్కారము.)

ఏతథ్సోమస్య సూర్యస్య సర్వలిఙ్గగ్ స్థాపయతి
పాణిమన్త్రం పవిత్రం।

(ఈ పరమేశ్వరలింగము సూర్య, చంద్రాది సమస్త దేవతలకు మూల కారణమై యొప్పుచున్నది. పాపులను పవిత్రమొనర్చునది, వేదమంత్రము లన్నియును అతనికి శరీరము అనగా అతడు వేదమయుడు. పైమంత్రములచే లోకులు

సువర్ణాదిరూపముల శివలింగముల ప్రతిష్ఠింతురు.)

సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వై నమో నమః।
భవే భవే నాతి భవే భవస్వ మామ్ భవోద్భవాయ నమః।

(పరమేశ్వరుని పశ్చిమముఖరూపమునకు సద్యోజాతమని పేరు. సద్యోజాతరూపుడగు పరమేశుని శరణుజొత్తును. ఓ సద్యోజాతా! నన్ను మాటిమాటికి జన్మించునట్లు చేయక తత్వజ్ఞానమునకై (మోక్షజ్ఞానమునకై) ప్రోత్సహింపుము. సంసారమునుండి యుద్ధరించు సద్యోజాతా! నీకు నమస్కారము.)

ఓం వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమః శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః కాలాయ నమః కలవికరణాయ నమో బలవికరణాయ నమో బలప్రమథనాయ నమః స్సర్వభూత దమనాయ నమో మనోన్మనాయ నమః

(సుందరుడు, ప్రకాశించువాడును, జగదుత్పత్తికి పూర్వముననుండువాడును, సర్వశ్రేష్ఠుడును, ప్రళయకాలమున రోదనమునకు కారణభూతుడును, కాలరూపుడును, సుఖమును స్వీకరించువాడును, వివిధ జగత్కారకుడును, రాక్షసుల బలమును ధ్వంసమొనర్చువాడును, సర్వప్రాణుల శిక్షించువాడును, సర్వజ్ఞుడును సర్వజ్ఞతముడునగు శివుని ఉత్తరముఖమునకు నమస్కారము. శివుని ఉత్తరముఖమునకు వామదేవమను పేరుగలదు.)

అఘోరేభ్యో ఽథఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః।
సర్వే భ్యః స్సర్వ శర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః।

(పరమేశ్వరుని దక్షిణముఖమునకు అఘోరమనిపేరు. అతని ఆకారములు కొన్ని శాన్తములు, మఱికొన్ని రాజసములు భయంకరములు. ఇక కొన్ని

తామసములగుటచే ఘోరతరములు. ఓ పరమేశ్వరా! నీ సాత్త్విక, రాజస తామసములగు రుద్రరూపములకు సర్వదేశములందును, సర్వకాలములందును నమస్కారము.)

ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి
తన్నోరుద్రః ప్రచోదయాత్।

(పూర్వోక్తమునకు తత్పురుషుడని పేరు. గురుముఖమునను, శాస్త్రములవలనను, ఆ శివుని పూర్వముఖరూపుడగు తత్పురుషదేవుని తెలిసికొనుచున్నాము. ఆ తత్పురుష దేవుని ధ్యానించుటకతడు మాకు ధ్యాన, జ్ఞానములకు ప్రేరణ కల్గించుగాక.)

అద్వైతంవిష్ణచరుంనిర్వపతి, ఋజ్ఞోవైవిష్ణుః,
యజ్ఞఏవాంతతః। ప్రతితిష్ఠతి, సోఽ (అ)త్రజుహోతి,
విష్ణవేస్వాహా, యజ్ఞాయస్వాహా ప్రతిష్ఠాయైస్వాహేతి।
పర్యాప్త్యా అనన్తరాయాయ సర్వస్తోమోతి రాత్ర
ఉత్తమ మహర్భవతి।
సర్వస్యాప్త్యై సర్వస్య జిత్యై
సర్వమేవ తేనాప్నోతి సర్వంజయతి॥

(సర్వవ్యాకుడు, సర్వమునకు ప్రభువగు విష్ణువును పూజించుదినమే శ్రేష్ఠదినము. విష్ణుకీర్తనము సకలాభిష్టముల నొసంగును. సకల కష్టములనుండి జయమును కల్గించును. సర్వత్ర విజయమును సిద్ధింపజేయును.)

నమో హిరణ్య బాహవే హిరణ్య వర్ణాయ
హిరణ్య రూపాయ హిరణ్య పతయే ఽ(అం)oమ్బికాపతయ
ఉమాపతయే పశుపతయే నమో నమః

(బ్రహ్మాది స్తంభపర్యంతమున కధిపతియు, పార్వతీపతియు, తేజోమయుడును,

హిరణ్యశరీరుడును, దుర్లభములగు వేదాక్షరముల కుత్పత్తిరూపుడు, ఉమాపతియునగు, హిరణ్యబాహువునకు నమస్కారము.)

సర్వోవై రుద్రస్తస్మైరుద్రాయ నమో అస్తు
పురుషోవైరుద్రస్సన్మహో నమో నమః।

(ఏ పార్వతీపతి సర్వప్రాణుల హృదయమున వసించుచున్నాడో, ఎవడు జడాత్మకమగు ప్రకృతికంటె నతీతుడో ఎవడు సద్రూపతేజోమయుడో అట్టి రుద్రునకు నమస్కారము.)

విశ్వం భూతం భువనం చిత్రం
బహుధాజాతంజాయమానంచయత్।
సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు।

(జడాత్మకమగు విశ్వము చేతనరూపమగు భూతము, చేతనాచేతనరూపమై ఉదయించినదియు, ఉదయించబోవునదియగు ప్రపంచమంతయు విశ్వాత్మకుడగు ఆ శివేడే. అట్టి పరమేశ్వరునకు నమస్కారము.)

కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయతవ్యసే
వోచేమశ స్తమగ్ హృదే।
సర్వోహ్యేషరుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు।

(ప్రశస్తుడగు రుద్రునకు నమస్కారము. అందుత్తమ జ్ఞానయుక్తుడు, భక్తుల కభీష్టముల వర్షించువాడు స్తుతింపదగినవాడు, సర్వహృదయముల వసించువాడు మిక్కిలి సుఖకరుడు, సర్వమయుడు అయినట్టి రుద్రుని ప్రశంసింతుము.)

యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః।
తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః।

- - -

(కేచిత్

38. ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం స్వారాజ్యం
వైరాజ్యం పారమేష్ఠ్యం
రాజ్యం మహారాజ్య మాధిపత్యమయం సమంత
పర్యా ఈస్యాత్॥

39. సార్వభౌమ స్సార్వాయుషః। ఆంధాతాపరార్ధాత్।
పృధివ్యై సముద్రపర్యంతాయా ఏకరాదితి।
తదప్యేష శ్లోకో భవతి॥

40. మరుతః పరివేష్టారో మరుత్తస్యా వసన్గ్రృహే।
అవిక్షతస్య కామప్రే ర్విశ్వేదేవా స్సభాసద ఇతి। అథైతం
విష్ణవే చరుం నిర్వపతి।
యజ్ఞోవై విష్ణుః। యజ్ఞ ఏవాం తతః ప్రతితిష్ఠతి।
సోత్రజుహోతి।
విష్ణవే స్వాహా। యజ్ఞాయ స్వాహా। ప్రతిష్ఠాయై స్వాహేతి॥
అథైతం విష్ణచరుంనిర్వపతి, ఋజ్ఞోవైవిష్ణుః యజ్ఞఏవాంతతః
ప్రతితిష్ఠతి, స్థోత్రజుహోతి, విష్ణవేస్వాహా, యజ్ఞాయస్వాహా
ప్రతిష్ఠాయైస్వాహేతి.
పర్యాప్త్యా అనన్తరాయాయ సర్వస్తోమోతి రాత్ర
ఉత్తమం మహర్భశతి।

సర్వస్యాప్త్యై సర్వస్య జిత్యై సర్వమేవ తేనాప్నోతి సర్వంజయతి
నమో హిరణ్య బాహవే హిరణ్య వర్ణాయ
హిరణ్య రూపాయ హిరణ్య పతయే మ్బికాపతయ
ఉమాపతయే పశుపతయే నమో నమః
సర్వోవై రుద్రస్తస్మైరుద్రాయ నమో అస్తు
పురుషోపవైరుద్రస్సన్మహో నమో నమః
విశ్వం భూతం భువనం చిత్రం
బహుధాజాతంజాయమానంచయత్
సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు
కద్రుద్రాయ ప్రచేతసే మాఢుష్టమాయతవ్యసే వోచేమశ స్తమగ్ హృదే
సర్వోహ్యేషరుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు
యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః
తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః
నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహీ
తన్నో విష్ణుం ప్రచోదయాత్
(శ్రీమన్నారాయణుడు, సర్వవ్యాప్తియైన వాసుదేవుడు. మహావిష్ణువు మా బుద్ధిని, ఆలోచనను అపరోక్షానుభవ లాభసిద్ధియందు ప్రేరేపించునుగాక. (ఇది నారాయణ గాయత్రి మంత్రం. ఇక్కడ ఏ దేవుని స్తుతిస్తే ఆదేవుని గాయత్రి చెప్పుకోవచ్చు))
ఆకాశా త్పతితం తోయం యథా గచ్ఛతి సాగరమ్
సర్వదేవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

(ఆకాశం నుండి పడిన నీరు సముద్రాన్ని ఎలా చేరుతుందో, అదే మాదిరిగా ఏ దేవునికి నమస్కారముచేసినా, ఆ నమస్కారం కేశవునకే చెందుతుంది.

ఆవాహి తేభ్యః -- నమః సువర్ణదివ్యమంత్రపుష్పం సమర్పయామి.

// ఇతి మహా మంత్రపుష్పమ్ //

((అధికపాఠం...))

(Mantrapushhpa is a collection of select verses from major scriptures, generally the first or the first few verses. In Shrii-VaishhNava Saampradaaya, mantrapushhpa is usually recited during the archana portion of ijyaaraadhana, when tulasi archana is performed.

Mantrapushhpa may also be recited independently, and one can perform maanasika archana.

There are minor variations in the composition of mantrapushhpa even within the shrii-vaishhNava saampradaaya. The following is one typical version).

హరిః ఓం। అగ్ని మీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజం। హోతారగ్ం రత్నధాతమం॥ హరిః ఓం॥

హరిః ఓం। ఇషే త్వోర్జే త్వా వాయవస్థోపాయవస్థ దేవో వః సవితాప్రార్పయతు। శ్రేష్ఠతమాయ కర్మణ ఆప్యాయధ్వ మగ్న్యాదేవభాగమూర్జస్వతీః పయస్వతీః ప్రజావతీరనమీవా అయక్ష్మామావస్తేన ఈశత మాఘశగ్ంసో రుద్రస్య హేతిః పరివోవృణక్తు ధ్రువా అస్మిన్ గోపతౌ స్యాత బహ్వీర్యజ

Kiron Type Institute

మానస్య వశూన్ పాహి॥ హరిః ఓం॥

హరిః ఓం। అగ్న ఆయాహి వీతయే ఘృణానో హవ్యదాతయే।
నిహోతా సత్సి బర్హిషి। హరిః ఓం॥

హరిఃఓం। శన్నోదేవీరభిష్టయ ఆపోభవన్తు పీతయే।
శంయోరభిస్రవన్తునః। హరిః ఓం॥

హరిః ఓం। ఓం మిత్యగ్రేవ్యాహరేత్। నమఇతి పశ్చాత్।
నారాయణాయేత్యు పరిష్టాత్। ఓం మిత్యేకాక్షరం।
నమఇతి ద్వే అక్షరే। నారాయణాయేతి పంచాక్షరాణి।
ఏతద్వై నారాయణస్యాష్టాక్షరం పదం।
యోహవై నారాయణస్యాష్టాక్షరం పదమధ్యేతి।
అనపబ్రవస్సర్వమాయురేతి।
విందతే ప్రాజాపత్యం రాయస్పోషం గౌపత్యం।
తతోఽ మృతత్వమశ్నుతే తతోఽ మృతత్వమశ్నుత ఇతి।
య ఏవం వేద। ఇత్యుపనిషత్। హరిః ఓం॥

యోఽపాం పుష్పం వేద।పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్భవతి
.... ఇమేవైలోకా అప్సు ప్రతిష్ఠితాః। ....

రాజాధిరాజాయ ప్రసహ్యాసాహినే।
నమోవయం వై శ్రవణాయ కుర్మహే।
స మే కామాన్కామ కామాయ మహ్యమ్।

కామేశ్వరో వై శ్రవణో దదాతు।
కుబేరాయ వై శ్రవణాయ మహారాజాయ నమః॥

అథకర్మాణ్యాచారాద్యాని గృహ్యన్తే ఉదగయన పూర్వ పక్షాహ
పుణ్యాహేషు కార్యాణి యజ్ఞోపవీతినా ప్రదక్షిణం॥

ఇచ్ఛామోహి మహాబాహుం రఘువీరం మహాబలం
గజేనమహతా యాన్తం రామంఛత్రా వృతాననం
తం దృష్ట్వా శత్రు హన్తారం మహర్షీణాం సుఖావహం
బభూవ హృష్టా వైదేహీ భర్తారం వరిషస్వజే॥

తాసామావిరభూచ్చౌరిః స్మయమాన ముఖాంబుజః
పీతాంబరధరఃస్రగ్వీ సాక్షాన్మన్మథ మన్మథః॥

తమద్భుతం బాలకమమ్బుజేక్షణం
చతుర్భుజం శఙ్ఖగదాద్యుదాయుధం
శ్రీవత్స లక్ష్మ్యం గలశోభి కౌస్తుభం
పీతామ్బరం సాన్ద్ర పయోధ సౌభగం॥

మహార్హవైఢూర్య కిరీటకుంటల త్విషా పరిష్వక్త
సహస్ర కున్తలం
ఉద్దామకాఞ్చ కదకఙ్కణాదిభిర్విరోచమానం వసుదేవ ఐక్షత॥

జ్యోతీంష విష్ణుః భువనాని విష్ణుః వనాని విష్ణుః

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

గిరయో దిశశ్చ
నద్యః సముద్రాశ్చ స ఏవ సర్వం
యదస్తియన్నాస్తిచ విప్రవర్యాః॥

మాయావీ పరమానన్దం త్యక్త్వా వైకుణ్ఠముత్తమం
స్వామి పుష్కరణీతీరే రమయా సహ మోదతే
భోగిరాజ గిరిగత్వా స్వామి పుష్కరిణీతటే
రమతే రమణి కాన్తే రమణీయే శ్రియః పతిః॥

వైకుణ్ఠేతు పరేలోకే శ్రియాసార్ధం జగత్పతిః
ఆస్తేవిష్ణురచిన్త్యాత్మా భక్తైర్భాగవతైస్సహ॥
అహో వీర్యమహో శౌర్యమహో బాహు పరాక్రమః
నారసింహః పరం దైవమహోబిల మహోబిలం॥

వేఙ్కటాద్రి సమం స్థానం బ్రహ్మాణ్డే నాస్తి కించన
వేఙ్కటేశ సమౌదేవో న భూతో న భవిష్యతి॥

ఫాల్గునేమాసి పూర్ణాయాముత్తరక్షేన్దువాసరే
గోవిందరాజో భగవానావిరాసీ న్మహామునే॥

కదా పునః శఙ్ఖరథాఙ్గకల్పక ధ్వజారవిన్దాఙ్కుశ
వజ్రలాఞ్ఛనం
త్రివిక్రమ త్వచ్చరణామ్బుజద్వయం

మదీయమూర్ధానమలంకరిష్యతి॥

అఖిలభువన జన్మ స్తేమభంగాదిలీలే వినత వివిధ
భూత వ్రాత రక్షైక దీక్షే
శ్రుతి శిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే భవతు
మమ పరస్మిꣳ(న్) శేముషీ భక్తిరూపా॥

పారాశర్య వచస్సుధాముపనిషత్ దుగ్ధాద్రిమధ్యోదృతాం
సంసారాగ్ని విదీపనవ్యపగతః ప్రాణాప్త (ప్రాణాత్మ) సఞ్జీవినీం
పూర్వాచార్య సురక్షితాం బహుమతి వ్యాఘాత దూరస్థితాం
ఆనీతాన్తు నిజాక్షరైః సుమనసో
భూమాఃపిబꣳ(న్) త్వాన్వయం॥

మణివర ఇవ శౌరేర్నిత్యహృద్యోపి జీవః
కలుషమతిరవిందꣳ(న్) కింకరత్వాధిరాజ్యం
విధిపరీణతిభేదాత్ వీక్షితస్తేనకాలే
గురుపరిషదుపజ్ఞ్నం ప్రాప్యగోపాయతిస్వం॥

ఉపవీతినమూర్ధ్వపుండ్రవన్తం
త్రిజగత్ పుణ్య ఫలం త్రిదణ్డహస్తం
శరణాగతసార్థవాహమీడే
శిఖయాశేఖరిణం పతింయతీనాం॥

భాద్రపద మాసగత విష్ణువిమలర్క్షే

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

వేఙ్కట మహీధ్రపతి తీర్థ దినభూతే
ప్రాదురభవత్ జగతి దైత్యరిపుఘంటా
హంత కవితార్కిక మృగేన్ద్ర గురుమూర్త్యా॥

దృగ్భ్యాం దీర్ఘానుకంపాభ్యామస్మత్ గురు పరంపరాం
పేమ్ణా గోవిన్దరాజాయ ప్రేక్షమాణాయ మఙ్గళం॥

కల్యాణాద్భుత గాత్రాయ కామితార్థప్రదాయినే
శ్రీమతే వేఙ్కటేశాయ శ్రీనివాసాయ మఙ్గళం॥

శ్రీనగర్యాం మహాపుర్యాం తామ్రపర్ణ్యుత్తరీ తటే
తింత్రిణీ మూలధామ్నే శ్రీ శఠకోపాయ మఙ్గళం॥

-- ఓం శాన్తిః శాన్తిః శాన్తిః -- హరిః ఓం --

నీళాసూక్తమ్

నీళాం దేవీం శరణమహం ప్రపద్యే సుతరసితరసో నమః। గృణాహి॥
ఘృతవతీ సవితరాధిపత్యైః పయస్వతీ రన్తిరాశానో అస్తు।
ధ్రువా దిశాం విష్ణుపత్న్యఘోరా ఽస్యేశానా సహసో యా మనోతా॥
బృహస్పతిర్మాతరిశ్వోత వాయుస్సన్ధువానా వాతా అభి నో గృణన్తు।
విష్టమ్భో దివో ధరుణః పృథివ్యా అస్యేశానా జగతో విష్ణుపత్నీ॥
మహాదేవ్యైచ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి।
తన్నో నీళా ప్రచోదయాత్॥

- - హరిః ఓం - -

-- భూ సూక్తమ్ --

భూమిర్భూమ్నా ద్యౌర్వరిణాఽన్తరిక్షం మహిత్వా।
ఉపస్థేతే దేవ్యదితేఽగ్నిమన్నాదమన్నాద్యాయాదధే॥
ఆఽయం గౌః పృశ్ని రక్రమీదసనాన్మాతరం పునః।
పితరం చ ప్రయఙ్(న్)స్సువః॥
త్రిగ్ంశద్ధామ విరాజతి వాక్పతఙ్గాయ శిశ్రియే।
ప్రత్యస్య వహద్యుభిః॥
అస్య ప్రాణాదపానత్యన్తశ్చరతి రోచనా। వ్యఖ్యన్మహిషస్సువః ॥
యత్వా, క్రుద్ధః పరో వప మన్యునా యదవర్త్యా।
సుకల్పమగ్నే తత్తవ పునస్త్వోద్దీపయామసి॥
యత్తే మన్యుపరోప్తస్య పృథివీమను దధ్వసే।
ఆదిత్యా విశ్వే తద్దేవా వసవశ్చ సమాభరఙ్(న్)।
మేదినీ దేవీ వసున్ధరా స్యాద్వసుధా దేవీ వాసవీ। బ్రహ్మవర్చసః పితౄణాం శ్రోత్రం చక్షుర్మనః। దేవి హిరణ్యగర్భిణీ దేవి ప్రసోదరీ। రసనే సత్యాయనే సీద। సముద్రవతీ సావిత్రీ హనో దేవీ మహ్యఙ్గీ। మహోధరణి మహో ధృతిష్ఠాః శృఙ్గే శృఙ్గే యజ్ఞే యజ్ఞే విభీషిణీ ఇన్ద్రపత్నీ వ్యాపినీ సరసిజ ఇహా వాయుమతీ జలశయనీ స్వయన్ధా రాజా సత్యన్థో పరిమేదినీ సో పరిధత్తం గాయ। విష్ణుపత్నీం మహీం దేవీం మాధవీం

మాధవప్రియామ్। లక్ష్మీంప్రియసఖీం దేవీం నమామ్యచ్యుతవల్లభామ్। ఓం ధనుర్ధరాయై విద్మహే సర్వ సిద్ధ్యై చ ధీమహి। తన్నో ధరా ప్రచోదయాత్। ఓం ధనుర్ధరాయై విద్మహే సర్వ సిద్ధ్యై చ ధీమహి। తన్నో ధరా ప్రచోదయాత్। మహీం దేవీం విష్ణుపత్నీమజూర్యామ్। ప్రతీచీమేనాగ్ంహవిషా యజామః। త్రేధా విష్ణురురుగాయో విచక్రమే। మహీం దివం పృథివీమన్తరిక్షమ్। తచ్ఛ్రోణైతి శ్రవ ఇచ్ఛమానా। పుణ్యగ్గ్ శ్లోకం యజమానాయ కృణ్వతీ॥

-- హరిః ఓం --



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)